# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

పటాన్‌చెరువు

సర్క్యులర్ నెం.11/2018 తేది.08-07-2018

కామ్రేడ్,

వరంగల్ జిల్లా కార్యదర్శి తేది. 17-01-2018న 3వ సర్కిల్ కార్యవర్గము నిర్వహించుటకు సహకరించినారు. జిల్లాలోని ఎన్.ఎఫ్.టి.ఇ. కార్మికులు ధైర్యంగా కార్యవర్గ సమావేశాలు జరిపించుటలో సహకరించినారు. వారందరికి సర్కిల్ యూనియన్ ధన్యవాదములు తెలియజేస్తుంది.

**3వ పి.ఆర్.సి. పరిస్థితి:** జూన్ రెండవ వారంలో డి.ఒ.టి., బి.ఎస్.ఎన్.ఎల్.కు ఒక ఉత్తరం వ్రాసింది. దానిలో నాలుగు,ఐదు విషయాలపై వివరణ కోరిందని తెలిసింది. ఎందుకంటే డి.ఒ.టి.లో 3వ పి.ఆర్.సి. గూర్చి క్యాబినెట్ నోట్ తయారీలో ఉన్నది. అందులో అఫర్డెబిలిటీ క్లాజ్‌ను మినహాయింపు కొరకు డి.ఒ.టి., బి.ఎస్.ఎన్,.ఎల్.ను వివరణ అడిగిందని అనుకోవాలి. కావున పరిస్థుతులు ఎలా మారుతాయో వేచిచూడాలి. నాన్ ఎగ్జిక్యూటీలకు 3వ పి.ఆర్.సి.పై బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ వేజ్ రివిజన్ కమిటీని నియమించినది. దానిలో ఎన్ఎఫ్.టి.ఇ. నుండి ఇరువురిని, ఇ.యు నుండి ముగ్గురిని నియమించమని కోరింది. కానీ తేది. 03-07-2018న బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్ మెంట్ ఎఫ్.టి.ఇ. నుండి ముగ్గురిని, ఎంప్లాయీస్ యూనియన్ నుండి ఐదుగురని నామినేట్ చేయాలని తెలియజేసింది. మనము మొదట బి.ఎస్.ఎన్.ఎల్.లో ఉన్న అన్ని యూనియన్ల నుండి ఒక్కొక్కరిని వేజ్ కమిటీలో అనుమతించాలని కోరాము. దీని వల్ల సమస్య పరిష్కారము కొరకు మొదటి మెట్టుకు వచ్చాము. అఫర్డెబిలిటీ క్లాజ్‌ను మినహాయింపు వచ్చే వరకు 3వ పి.ఆర్.సి. రావటమంత సులభము కాదు. దీనిని దృష్టిలో పెట్టుకొని 26-06-2018న ఢిల్లీలో ఆల్ యూనియన్స్ / అసోసియేషన్స్‌ల సమావేశము జరిగింది. దానిలో ఒక ఆందోళన కార్యక్రమమును నిర్ణయించారు. దాని ప్రకారము తేది. 11-7-2018న లంచ్ అవర్‌లో అన్ని ఆఫీసుల ముందు ప్రదర్శనలు చేయాలని మరియు 24, 25, 26 తేదీలలో అన్ని ఆఫీసుల ముందు నిరాహార దీక్షలు చేయాలని నిర్ణయించారు. కావున ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుచున్నాను.

తేది. 01-02-2018 నాటికి బి.ఎస్.ఎన్.ఎల్.లో మొత్తం ఉద్యోగులు 183963, వారిలో ఎగ్జిక్యూటీలు 47388, నాన్ ఎగ్జిక్యూటీవ్‌లు 136575. గత మూడు సంవత్సరాలలో చూస్తే ప్రతి సంవత్సరము 6 వేలకు పై ఉద్యోగులు తగ్గుతున్నారు. 2019లో ఎన్నికలు జరుగేలోపు ఎందరు ఉద్యోగులుంటారో గమనించాలి.

బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ లావిష్‌గా ఖర్చులు చేస్తున్నారని అని యూనియన్‌లు / అసోసియేషన్‌లు సి.ఎం.డి/డైరెక్టర్ (హెచ్.ఆర్) గారి దృష్టికి తెచ్చారు. వాటిని నిలుపుదలపై చర్యలు లేవు. కానీ ఉద్యోగులకిచ్చే ఫ్యామిలీ ప్లానింగ్ అలవెన్స్‌ను తేది. 01-07-2018 నుండి నిలుపుదల చేస్తామని తేది.19-06-2018న ఉత్తర్వులు ఇచ్చారు. దీనిని నిరసిస్తూ సి.హెచ్.క్యూ, సి.ఎం.డి. గారికి ఉత్తరం వ్రాసింది. దీనికి 7 సి.పి.సి. ని సాకుగా చూపుతున్నారు. మరి బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులకు 3వ పి.ఆర్.సి. రాలేదనే విషయం తెలియదా అనేది మన ప్రశ్న? వితౌట్ ఓచర్‌ను పునరుద్ధరించాలని, ఎల్.టి.సి. కూడా ఇవ్వాలని మనము ఒక వైపు అడుగుతుంటే, అవి ఇవ్వక పోను ఫ్యామిలీ ప్లానింగ్ అలవెన్సు ను నిలుపుదల చేయడం సహించరానిది. దీనిపై కేంద్ర యూనియన్ సరియైన చర్యలు చేపట్టాలని తెలియజేశాము.

తేది. 28-01-2018 న జె.ఇ. ఎల్.ఐ.సి.ఇ. పరీక్ష జరిగింది. దీనిలో నామమాత్రంగా ఉత్తీర్ణులైనారు. దానిని రివ్యూ చేయాలని కోరాము. కానీ మేనేజ్‌మెంట్ సుముఖంగా లేదని తెలుస్తుంది. తిరిగి తొందరగా పరీక్ష నిర్వహిస్తామని తెలియచేస్తున్నారు.

తేది. 01-07-2018 నుండి 0.8% ఐ.డి.ఎ. పెరిగింది. అంటే మొత్తం 127.2% + 0.8% - 128%.

తేది. 29-06-2018 మరియు తేది. 30-6-2018న సర్కిల్ కార్యదర్శుల సమావేశము ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశానికి 27 మంది సర్కిల్ కార్యదర్శులు హాజరైనారు. ప్రతి రాష్ట్రంలో నున్న నిర్మాణ క్యాక్రమాల గూర్చి చర్చించినారు. బి.ఎస్.ఎన్.ఎల్.లో జరుగుచున్న మార్పుల గూర్చి కూడా చర్చించినారు. ఈ సమావేశాలలో ఈ క్రింది సమస్యలపై నిర్ణయాలు తీసుకోవడము జరిగింది.

1. 3వ పి.ఆర్.సి. గూర్చి ఆందోళన కార్యక్రమాలు చేపట్టుట.
2. ఎన్.ఇ.-1 నుండి ఎ.ఇ.-6 లో నున్న వారి ,స్టాగినేషన్ లేకుండా చేయుట.
3. ఎన్.ఇ.పి.పి.లో నున్న కష్టాలు నివారించుటకు చర్యలు మరియు క్రొత్త ప్రమోషన్ల పాలసీ ఎగ్జిక్యూటీలకు ఉన్న విధంగా ఉండాలని డిమాండ్‌ను పెట్టుట.

4. సం॥లో జరుగు పరీక్షల గూర్చి క్యాలెండర్‌ను జనవరి నెలలోనే విడుదల చేయించుట.
5. సీనియర్ అకౌంటెంట్లకు గ్రూప్"బి" స్టేటస్ గూర్చి చర్యలు తీసుకొనుట.
6. టి.టి, జె.ఇ., జె.టి.ఓ., జె.ఎ.ఓ, పరీక్షలు జరిపించుటకు చర్యలు తీసుకొనుట మరియు రిక్రూట్‌మెంట్ నిబంధనలలో కొన్ని మార్పులు చేయించుటకు చర్యలు తీసుకొనుట.
7. మిగిలిన క్యాజువల్ మజ్దూర్లను రెగ్యులర్ చేయించుటకు చర్యలు.
8. 2015-16 సం॥నికి పి.ఎల్.ఐ. (బోనస్) పై చర్యలు తీసుకొనుట మొదలగునవి.

పై సమస్యలు సాధించుటకు కేంద్ర యూనియన్ చర్యలు తీసుకోవాలని నిర్ణయించినారు. వాటిని సాధించుటకు అందోళన కార్యక్రమము చేపట్టాలని నిర్ణయించడము జరిగినది.

బి.ఎస్.ఎన్.ఎల్.లో రెవెన్యూ (రాబడి) తగ్గిందనే సాకుతో ఉద్యోగులకిచ్చే జీత భత్యాలు తేదీలలో మార్పు చేసింది. గ్రూప్ 'ఎ' అధికారులకు ప్రతి నెల 5వ తేదీన, గ్రూప్ బి.సి.డి. ఉద్యోగులకు ప్రతి నెల 1వ తారీఖున సాలరీలు ఇవ్వాలని నిర్ణయించగా ఎన్.ఎఫ్.టి.ఇ. దానిని వ్యతిరేకించింది. ప్రస్తుతము గత నెల జూన్‌లో 30 వ సాలరీ ఇచ్చినారు. తరువాత పరిస్థితి గూర్చి సి.ఎం.డి., డైరెక్టర్ (హెచ్.ఆర్.)తో చర్చించాల్సి యున్నది.

డిజిగ్నేషన్ల మార్పు (హోదాల మార్పు): తేది. 08-06-2018 న ఇచ్చిన ఆర్డర్ ప్రకారము ఎన్.ఇ. -6 టు ఎన్.ఇ7 స్కేల్‌లో ఉన్న టి.ఒ.ఎ.(టి.జి.), టి.ఓ.ఎ.(పి), పి.ఓ.ఎ.(జి) టి.ఒ.ఎ(టి)లను జూనియర్ ఆఫీస్ అసిసియేట్ (జి/పి/టి/టి.జి.)గా పిలుస్తారు. (బి) తెలికం ఫ్యాక్టరీలో నున్న చార్జ్‌మెన్లను జూనియర్ ఇంజనీర్ (టెలికం ఫ్యాక్టరీ, జె.ఇ.(టి.ఎఫ్) , (సి) ఎన్.ఇ.9 నుండి ఎన్.ఇ. 12 స్కేలులో ఉన్న డ్రాఫ్ట్‌మెన్ సివిల్/ఎలక్ట్రికల్/ టెలికం ఫ్యాక్టరీ లలో ఉన్న వారిని జూనియర్ ఇంజనీర్ సివిల్/ఎలక్ట్రికల్‌గా పిలుస్తారు. ఇంకా 19 క్యాడర్ల డిజిగ్నేషన్లు మార్చాల్సి ఉన్నది. పేరు మార్పుటలో కొన్ని ఇబ్బందులు వచ్చినవి, అవి త్వరలో పరిష్కారం కాగలవు.

ఎ.పి. తెలంగాణ బైఫర్‌కేషన్ సమస్య చివరి దశల్లో యున్నది. డైరెక్టర్ (హెచ్.ఆర్.) గారి అధ్యక్షతన జరిగిన నిర్ణయం ప్రకారం సజావుగానే జరుగుచున్న సమయంలో, డైరెక్టర్ (హెచ్.ఆర్) ఒకటి, రెండు విషయాలలో మినహాయింపు ఇవ్వడం లో సమస్య జటిలంగా మారింది. దానిపై సర్కిల్, కేంద్ర యూనియన్‌లు తమ నిరసనను తెలియచేశాయి. కేంద్ర యూనియన్ సాఫ్ట్ టెన్యూర్ గురించి ప్రయత్నాలు మొదలు పెట్టింది. విజయవాడకు బైఫర్‌కేషన్‌లో వెళ్ళిన వారిని తిరిగి వెనక్కు తీసుకురావడానికి మన యూనియన్ నిబద్ధతగా ఉన్నదని గుర్తించాలి.

ఆల్ ఇండియా కాన్ఫరెన్స్‌లో తీసుకున్న నిర్ణయం ప్రకారం జూలై నుండి యూనియన్ చందా రూ. 25/-లుకు బదులుగా రూ. 44/-లు సభ్యుల నుండి రికవరీ చేస్తారు. దీనిలో రూ. 15/-లు సర్కిల్‌కు, రూ. 15/-లు జిల్లాకు, రూ. 14/-లు కేంద్ర యూనియన్‌కు చెందుతాయి. దీనిపై కార్పోరేట్ ఆఫీసు తేది. 05-07-2018న ఆర్డర్ జారీ చేసింది. (ఫైల్ నెం. బి.ఎస్.ఎన్.ఎల్/39-6/ఎస్.ఆర్/2013 తేది. 05-07-2018).

బి.ఎస్.ఎన్.ఎల్.లో ఏ ఉద్యోగి అయినా రిటైర్‌మెంట్ సమయంలో స్వంత విషయాలలో కోర్టులో కేసు పెండింగులో యున్నచో అతనికి రిటైర్‌మెంట్ ద్వారా వచ్చు డబ్బులు ఇవ్వవచ్చని, కార్పోరేటు ఆఫీసు తేది. 05-07-2018న విజిలెన్స్ అధికారులు క్లియరెన్సులు ఇవ్వాలని సూచించినది. డిపార్టుమెంట్ కేసులు పెండింగులో వుంటే ఇది వీలుకాదని చెప్పింది. (నెం. 22-22/2017/జనరల్/వ్యాల్యూమ్-1, తేది. 05-07-2018).

బి.ఎస్.ఎన్.ఎల్. కంపెని ప్రైవేట్ ఆపరేటర్ల నుండి గట్టి పోటీ ఎదుర్కొనుచున్నది. కావున రెవెన్యూ పెంచాల్సిన అవసరమున్నది. మరియు మార్కెటింగ్ చేయు పద్ధతులలో గణనీయంగా మార్పులు చేయాల్సియున్నది. దీనిపై మనమంతా కృషి చేయాలని కోరుచున్నాము.

ఉద్యమాభివందనములతో...

(ఎ.రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.

**ఎన్.ఎఫ్.టి.ఇ. - జిందాబాద్ / కార్మికుల ఐక్యత - వర్ధిల్లాలి / బి.ఎస్.ఎన్.ఎల్. లాంగ్ లీవ్**